## యేసు క్రీస్తు ప్రేమ

# శాశ్వతమైంది

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

యేసుక్రీస్తు మనుషుల ఎడల చూపిన ప్రేమ శాశ్వతమైందనీ, ఆయన ప్రేమ అనంతమైందని ప్రముఖ ఆర్సీఎం పాలేరు విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ కొమ్ము ఆంతోని అన్నారు. శనివారం రాత్రి చింతకాని మండల పరిధిలోని గాంధీనగర్ కాలనీలో రెండు రోజుల పాటు జరుగనున్న తపస్సుకాల సువార్త సభలకు తొలిరోజున రెవరెండ్ ఫాదర్ ఆంతోని ముఖ్య వక్తగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మనుషులను సకల పాపములనుండి పునీతులుగా చేసి, రక్షించేందుకు యేసుక్రీస్తు భూలోకానికి మనిషి రూపంలో జన్మించారని అన్నారు. మనం చేసిన పాపాలకోసం ఆయన అనేక శ్రమలు అనుభవించారని గుర్తుచేశారు. దేవుడు చూపిన మార్గాన్ని అనుసరించకుండా మనిషి అనేక రకాలుగా లోకాశలలో జీవిస్తున్నారని రెవ.ఫా. ఆంతోని తెలిపారు. ఉపవాస దినాలలో క్రైస్తవులు పవిత్రమైన మనసుతో దేవుని ఆరాధించాలని సూచించారు. బైబిల్ చూపిన మార్గంలో




ఎదుటి వారి ఎడల ప్రేమ, దయ, కరుణ చూపాలని భక్తులకు సూచించారు. మనం మన పాపములకు దూరంగా ఉండగలిగితే దేవుని ప్రేమకు దగ్గర వుతామని అన్నారు. మనిషి తన స్వార్థం కోసం అనేక రకాలుగా దేవుని మార్గానికి దూరంగా ఉంటున్నాడని అన్నారు. మనకు కలిగిన దానిలో దేవునికి సమర్పించడానికి కూడా మనిషి వెనుకాడు తున్నారని అన్నారు. స్థానిక విచారణ గురువులు రెవరెండ్ ఫాదర్ సంపత్, చింతకాని విచారణ గురువులు రెవ.ఫా రఫాయేలు మాట్లాడుతూ.. గాంధీనగర్ సంఘ ఉపదేశి మర్రి ప్రకాశ్, సంఘ పెద్దల సహకారంతో కనీవినీ ఎరుగని రీతిలో ఇంత పెద్ద విజయవంతంగా సువార్త సభలు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. వందల సంఖ్యలో వివిధ గ్రామాల నుండి తపస్సుకాల సమయంలో తరలిరావడంతో సువార్త సభలు విజయవంతం అయ్యాయని అన్నారు. ఆదివారం జరిగే ముగింపు సభలకు కూడా ప్రతీ గ్రామంనుండి అధిక





సంఖ్యలో తరలిరావాలని కోరారు. సువార్త సభలలో సెయింట్ థెరిస్సా స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ సంతోష్, బ్రదర్ జోజి, గాంధీనగర్ కాలనీ గ్రామ ఆర్సీఎం సంఘం ఉపదేశి మర్రి ప్రకాశ్, సంఘ పెద్దలు కాళంగి డేవిడ్, వలబజ్జి మరియదాసు, మేకల జయరాజు, లింగాల అనిల్, లింగాల అశోక్, మద్దిరాల క్రాంతి, ఆశాజ్యోతి, దర్శి కృష్ణ, రాజేశ్వరి, ఉపదేశులు బోయ తిరుపతి, యేసు, మర్రి శ్రావణి, కుమారి, సిరి, వనం నాగమణి, తుమ్మకొమ్మ శ్రీనివాసరావు, వలబజ్జి మరియమ్మ, అరికొట్ల మనస, అనంతసాగర్, రామకృష్ణాపురం1,2, బొప్పారం గ్రామ ఉపదేశులు దుమాల రవిందర్, పగిడిపల్లి గురువులు(యేసు), బల్లెం కొండలు, బోయ తిరుపతి(జోసఫ్), పందిళ్లపల్లి విచారణ సంఘ ప్రతినిధులు బోళ్ల కొండలు, తదితరులు పాల్గొన్నారు.

**కరుణామయుడు సినిమా ప్రదర్శన...**

గాంధీనగర్ కాలనీలో రెండు రోజులపాటు జరుగనున్న సువార్త సభల సందర్భంగా తొలిరోజైన శనివారం రాత్రి ఆరాధన ముగిసిన తరువాత తపస్సు కాలంలో యేసు క్రీస్తు శిలువ శ్రమలను గుర్తుచేసు కునేందుకు గాను సభా ప్రాంగణంలో కరుణామయుడు సినిమాను ప్రదర్శించారు. మనుషుల కోసం యేసు క్రీస్తు శిలువను మోస్తూ, కొరఢా దెబ్బలు తిని, శిలువపై తన బలియాగం అయిన దృశ్యాలను సినిమా ద్వారా చూపించారు. నేడు రాత్రి చివరి రోజున దయామయుడు సినిమాను ప్రదర్శించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు.